# సూర్య
నేటి దినపత్రిక
18వ
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా

శనివారం,9 నవంబర్ 2024 | 8 పేజీలు


## మానవత్వం చాటిన సర్కిల్ ఇన్స్పెక్టర్, సబ్ ఇన్స్పెక్టర్

**– అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితులకు చేయూత**



**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్:** అగ్నిప్రమాదంలో ఇంటితో పాటు సర్వం కోల్పోయిన బాధిత కుటుంబానికి జీలుగుమిల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.వెంకటేశ్వరరావు,సబ్ ఇన్స్పెక్టర్ పి.నవీన్ కుమార్ ఆర్థికచేయుత అందించి మానవత్వం చాటుకున్నారు. గురువారం రాత్రి చంద్రమ్మ కాలనీలో కొర్సా రమేష్ ఇల్లు దుస్తులు ఇతర సామాగ్రి అగ్నికి ఆహుతి అయ్యాయి. కుటుంబ పరిస్థితిని గమనించిన పోలీస్ అధికారులు గృహ యజమానికి నిత్యవసర వస్తువుల,దుప్పట్లను అంద చేసి దాతృత్వాన్ని చాటుకున్నారు. కొరస రమేష్ కు జీలుగుమిల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్, సబ్ ఇన్స్పెక్టర్ ఐదువేల రూపాయల ఖరీదు చేసే బియ్యం దుప్పట్లు నిత్యవసర వస్తువులను అందజేశారు. పోలీసు అధికారులు బాధితుడు పట్ల చూపిన మానవత్వానికి బాధిత కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు ప్రముఖులు రాజకీయ నాయకులు పోలీస్ సిబ్బంది అభినందనలు తెలిపారు.

## ముగ్గురు రెవెన్యూ ఉద్యోగుల

# సస్పెన్షన్

**ఇద్దరిని బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్**



**భీమవరం,మేజర్‌న్యూస్:** పలు ఆరోపణలు కారణంగా కలెక్టరేట్ రెవెన్యూ విభాగంలో పనిచేస్తున్న ముగ్గురు ఉద్యోగులను సస్పెన్షన్, ఇద్దరు ఉద్యోగులను బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఉత్తర్వులను జారీ చేశారు. రెవిన్యూ విభాగంలోని కొంతమంది ఉద్యోగులపై వివిధరకాల ఆరోపణలు వెల్లువెత్తడంతో వాస్తవాలను పరిశీలించేందుకు కలెక్టరేట్లోని పలు సెక్షన్లను జిల్లా కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు.రికార్డులు సరిగ్గా నిర్వహించకపోవడం,ఫైల్స్ నిర్ణీతగడువులో క్లియర్ చేయకపోవడం, సక్రమంగా విధులు నిర్వహించకపోవడం, గ్రీవెన్స్ పట్ల నిర్లక్ష్యం వహించడం, తదితర కారణాలను గుర్తించి పూర్తి విచారణకు తొలి చర్యలుగా మెజిస్టీరియల్ సెక్షన్ సీనియర్ అసిస్టెంట్ ఎస్.కె షకీల్,కోఆర్డినేషన్‌సెక్షన్ జూనియర్ అసిస్టెంట్ కె.జీవన్‌కుమార్, ఎస్టాబ్లిష్మెంట్ సెక్షన్ జూనియర్ అసిస్టెంట్ కుమారి యు.దివ్య స్మైలీలను సస్పెండ్ చేయడంతో పాటు, కోఆర్డినేషన్ సెక్షన్ జూనియర్ అసిస్టెంట్ ఐవిబిపి తేజను ఆచంట తాహాసిల్దార్ కార్యాలయమునకు, మెజిస్టీరియల్ సెక్షన్ జూనియర్ అసిస్టెంట్ యు.వెంకట్

- తరువాయి 2లో..





## గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు

# చట్ట రీత్యా నేరం

**– స్కానింగ్ సెంటర్లపై తరచూ డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించాలి**
**– జిజిహెచ్‌లో నవజాత శిశువుల ఐసియుకు ప్రతిపాదనలు సిద్ధం చేయండి**

**ఏలూరు,మేజర్‌న్యూస్:** జిల్లాలో మాతృ శిశుమరణాలు సంబవించకుండా ప్రతిదశలోను వైద్య ఆరోగ్య ,మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది అప్రమత్తతతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధ్యక్షతన లింగ నిర్ధారణ నిషేధచట్టం-1994 అమలుపై జిల్లాస్థాయి మల్టీమెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ సలహా కమిటీ, జిల్లా ఎండిఎస్ఆర్, సిడిఎస్ఆర్ జిల్లాస్థాయి సమీక్షా సమావేశం జరిగింది. ఈసందర్భంగా జిల్లాకలెక్టర్‌కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ మాతా శిశు మరణాలను గణనీయంగా నియత్రించేందుకు అవలంబించాల్సిన వ్యూహాలపై అనుభవజ్ఞులైనవైద్యులతో సంబంధిత వైద్యులకు ఓరియంటేషన్ నిర్వహించాలని డిఎంహెచ్ఓ, డిసిహెచ్ఎస్ లను ఆదేశించారు. గత మూడేళ్లలో సంభవించిన మాతా శిశు మరణాల సంబంధించి కేస్ స్టడీ, ఏరకమైన వైద్యం అందిస్తే మరణాలను తగ్గించకలిగే అంశాలను విశ్లేషించాలన్నారు.ఈ విషయంలో వారికి ఓరియంటేషన్,కౌన్సిలింగ్

- తరువాయి 2లో..



## ఏలూరు పోలీస్ యంత్రాంగాన్ని అభినందించిన సిఎం చంద్రబాబు

**– పోగొట్టుకున్న ద్విచక్ర వాహనాన్ని మహిళకు తిరిగి స్వాధీన పరిచినందుకు కృతజ్ఞతలు**

**ఏలూరు,మేజర్‌న్యూస్:** పోగొట్టుకున్న ద్విచక్ర వాహనాన్ని పోలీసులు తిరిగి తనచెంతకు చేర్చిన వెంటనే ఓమహిళ తన ఆనందభాష్పాలతో పోలీసులకు కృతజ్ఞతలు తెలియజేసింది.ఈవీడియో వైరల్ కావడంతో ఏకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ వీడియో పై స్పందించి ఏలూరు జిల్లా పోలీసులను అభినందించారు. పోలీసులు ద్విచక్ర వాహనాన్ని ఏలూరు రెండో పట్టణ పోలీస్ స్టేషన్లో ఆమెకు తిరిగి ఇచ్చారు.ఇదే సమయంలో ఆమె ఎంతో భావోద్వేగంతో ఆనందభాష్పాలతో రెండోపట్టణ

- తరువాయి 2లో..

## సర్వీస్ రోడ్లు,ఫ్లై ఓవర్లు, కల్వర్టు పనులు

# తక్షణమే చేపట్టాలి

**- జాతీయ రహదారి పరిధిలో ప్రమాదాలు నివారణకు చర్యలు**
**- కేంద్ర రోడ్లు,రవాణా,రహదారుల మంత్రిత్వ శాఖ కార్యదర్శి ఉమాశంకర్‌కు ఎంపి పుట్టా మహేష్ విజ్ఞప్తి**



**డిల్లీ/ ఏలూరు,సూర్యబ్యూరో:** ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గంలో జాతీయరహదారి పరిధిలో సర్వీస్ రోడ్లు, ఫ్లైఓవర్లు,కల్వర్టు పనులు చేపట్టాలని కేంద్ర రోడ్లు రవాణా రహదారుల మంత్రిత్వ శాఖ కార్యదర్శి వి.ఉమాశంకర్ కు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు దిల్లీ కార్యాలయంలో శుక్రవారం ఆయనను కలిసి వినతిపత్రం అందజేశారు. నూజివీడు నుంచి ముసునూరు మీదుగా ఏలూరుకు వెళ్లే ఎన్ హెచ్ ం 216 రహదారిలో ట్రాఫిక్ సమస్యను అధిగమించ డానికి ఫ్లై-ఓవర్ నిర్మాణం చేపట్టాలని ఎంపీ కోరారు. 216 ఎన్‌హెచ్ రహదారిలో 70.465 కి.మీ వద్ద ఉన్న కల్వర్టుకు వర్షాకాలంలో వచ్చే వరదల వల్ల వంటలు ముంపునకు గురై,నేల కోతకు గురవుతుందని, కల్వర్టు నిర్మాణంపై మొదటి నుంచి రైతులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో మరో కల్వర్టు నిర్మిస్తామని ఇచ్చిన హామీ మేరకు 70.465కి.మీ వద్ద ఉన్న కల్వర్టును 70.385 వద్ద ఉన్న కల్వర్టు ద్వారా వరద నీటి ప్రవాహాన్ని మళ్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జీలుగుమిల్లి నుంచి కొవ్వూరు వయా కన్నాపురం వరకు ప్రతిపాదిత జాతీయ రహదారి 365బిబి ప్రాజెక్ట్‌హైవే అలైన్‌మెంట్‌ను కన్నాపురం ఆనుకుని బైపాస్ రోడ్డుగా మార్చారని, కాబట్టి పాత అలైన్‌మెంట్‌ను పునఃపరిశీలించాలని, ప్రతిపాదిత జాతీయ రహదారిని కన్నాపురం నుంచి వెళ్లేలాఅనుమతించాలని విజ్ఞప్తి చేశారు .ఆక్వారైతులు చేపల

- తరువాయి 2లో..

## జెఎన్టీయుకె యూనివర్శిటీ అధికారులతో ఏపిఎస్‌సిహెచ్ఇ నిపుణుల కమిటీ సమావేశం



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** జెఎన్‌టియుకె ప్రాంగణంలో శుక్రవారం ఉదయం విసి కాన్ఫరెన్స్ హాలు నందు నేషనల్ ఇనిస్టిట్యూట్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్)లో జెఎన్‌టియుకె మెరుగైన ర్యాంకు సాధించేందుకు గాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి (ఏపిఎస్‌సిహెచ్ఇ) నియమించిన నిపుణుల కమిటీ యూనివర్శిటీ అధికారులతో సమావేశమైంది. జెఎన్‌టియుకె ఇంటర్నల్ క్వాలిటీ అస్యూరెన్స్ సెల్ (ఐక్యూఏసి) డైరెక్టర్ ప్రొ.ఎంహెచ్ఎం.కృష్ణప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ. కె.వి.ఎస్.జి.మురళీకృష్ణ, రెక్టార్ ప్రొ. కె.వి.రమణ, ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ. వి.రవీంద్రనాథ్, ఓఎస్‌డి ప్రొ. డి.కోటేశ్వరరావు, నిపుణుల కమిటీ అన్నా యూనివర్శిటీ ఐక్యూఏసి డైరెక్టర్ ప్రొ. గుణశేఖరన్, వెల్లూరులోని విట్ డిప్యూటీ డైరెక్టర్ ర్యాంకింగ్స్ ప్రొ. మురుగన్, జెఎన్‌టియుకె యూనివర్శిటీ అధికా రులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ. కె.వి.ఎస్.జి.మురళీకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలోని విశ్వవిద్యా లయాల పనితీరును మెరుగుపర్చి ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్‌లో మొదటి 10 స్థానాలలో నిలిచేలా చేయాలనే ఉద్దేశ్యంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి (ఏపిఎస్‌సిహెచ్ఇ) ప్రతీ విశ్వవిద్యాలయానికి నిపుణులతో కూడిన కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జెఎన్‌టియుకె యూనివర్శిటీకి అన్నా యూనివర్శిటీ ఐక్యూఏసి డైరెక్టర్ ప్రొ.గుణశేఖరన్, వెల్లూరులోని విట్ డిప్యూటీ డైరెక్టర్ ర్యాంకింగ్స్ ప్రొ.మురుగన్‌లతో కూడిన కమిటీని నియమించిందన్నారు. జెఎన్‌టియుకె యూనివర్శిటీ ఎన్ఐఆర్ఎఫ్-2027 ర్యాంకింగ్స్‌లో మెరుగైన ర్యాంకు సాధించేందుకు యూనివర్శిటీలోని రెగ్యులర్ అధ్యాపకులకు పూర్తిస్థాయి రీసెర్చ్ స్కాలర్స్‌ను కేటాయిస్తామన్నారు. విదేశీ విద్యార్థుల ప్రవేశాలను మెరుగుపర్చేందుకు మరియు ఎంటెక్, పిహెచ్‌డి వంటి ఉన్నత విద్యనభ్యసించే విద్యార్థులను మరింత ప్రోత్సహిస్తామని, ఫ్యాకల్టీ స్టూడెంట్ రేషియో (ఎఫ్ఎస్ఆర్)ను పెంచేందుకు తగిన చర్యలు చేపడుతున్నామన్నారు. ఎన్ఐఆర్ఎఫ్‌లో ఉత్తమ ర్యాంకు సాధించేందుకుగాను యూనివర్శిటీ నుండి టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. అనంతరం ప్రొ.గుణశేఖరన్, ప్రొ.మురుగన్‌లు యూనివర్శిటీ డైరెక్టర్లు మరియు అధికారులతో సమావేశమై ఎన్ఐఆర్ఎఫ్‌లో ఉత్తమ ర్యాంకు సాధించేందుకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. తదుపరి యుసిఇకెలోని మౌలిక సదుపాయాల కల్పన, వసతులను, ఇంజనీరింగ్ విభాగాలను, ప్రయోగశాలలను పరిశీలించి పలుసూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్&డి డైరెక్టర్ ప్రొ.వి.రవీంద్ర, డిఏఏ ప్రొ.జి.యేసు రత్నం, అడ్మిషన్స్ డైరెక్టర్ ప్రొ. ఏ.ఎం.ప్రసాద్, లీగల్ & గవర్నమెంట్ అఫైర్స్ డైరెక్టర్ ప్రొ.ఎన్.బాలాజీ, ఎస్ఎంఎస్ డైరెక్టర్ ప్రొ. ఏ.కృష్ణమోహన్, ఐటి & ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్ ప్రొ.ఏ.ఎస్.ఎన్.చక్రవర్తి, ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ సెల్ డైరెక్టర్ ప్రొ.పి.సుబ్బారావు, ఎఫ్‌యుఆర్ డైరెక్టర్ ప్రొ. ఏ.స్వర్ణకుమారి, ఇఒడబ్ల్యు&జి డైరెక్టర్ ప్రొ.యు.వి.రత్న కుమారి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ (పిజి) ప్రొ.డి.హరిత, యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొ.ఎన్.మోహన్‌రావు, వైస్ ప్రిన్సిపాల్ ప్రొ. జి.వి.ఎస్. ఆర్.దీక్షితులు, ఐక్యూఏసి కో-ఆర్డినేటర్ డా.ఆర్.మధు, పాల్గొన్నారు.

## ఏలూరు పోలీస్ యంత్రాంగాన్ని అభినందించిన సిఎం చంద్రబాబు

మొదటిపేజి తరువాయి

పోలీసులకు కృతజ్ఞతలు తెలియ జేసింది. అయితే ఆమె భావోద్వేగ సమయంలో వీడియో వైరల్ అయింది దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం స్పందించారు. సిఎం స్పందిస్తూ ఆ గృహిణికి ఆ ద్విచక్ర వాహనం ఎంత అవసరమో ఆ వీడియో తెలియజేస్తుందని ఆయన తన ట్వీట్లో పేర్కొన్నారు. ఆమె కుమార్తె తల సేమియా వ్యాధితో బాధపడుతూ ఉండడంతో రక్తమార్పిడి కోసం ఆద్విచక్ర వాహనంపై ఆమెను ఆసుపత్రికి తీసుకువెళ్లేందుకు వినియోగిస్తుంది.ఆమె భావోద్వేగం తనకుమార్తెను ఆసుపత్రికితీసుకువెళ్లడానికి వినియో గించే ద్విచక్ర వాహనం చోరీకి గురై తిరిగి పోలీసులు ఆ వాహనాన్ని చేర్చడంతో పడే సంతోషం కనిపిస్తుందని ఆయన ట్వీట్ చేశారు. పోలీసులు వెంటనే స్పందించి పోగొట్టుకున్న వాహనాలను తిరిగి అందించడంలో చేసిన కృషి అభినందనీయమని ఆయన అన్నారు. అలివేణి ఆమె భర్తతో కలిసి శుక్రవారం జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ను కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. దీనిపై స్పందించిన జిల్లా ఎస్పీ అలివేణి కుమార్తెకు ఉన్న తల సేమియా కు సంబంధించి ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ నుండి నిధులు వచ్చేలా చర్యలు చేపడతామని ఆయన హామీ ఇచ్చారు. రెండో పట్టణ పోలీసులకు కూడా అలివేణి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఏలేరు వాగులో నలుగురు గల్లంతు

**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** ఇసుక కోసం వాగులోకి వెళ్లిన నలుగురు వ్యక్తులు గల్లంతు కావడంతో గాలింపు చర్యలు చేపట్టారు. ఏలేరు వాగును రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి పరిశీలించారు. అడ్డతీగల మండలం బొంగరాలపాడు వద్ద ఏలేరు వాగులో ఇసుక సేకరించడానికి దిగిన ఏలేశ్వరం మండలం తూర్పు లక్ష్మీపురానికి చెందిన వీరమాల భూషణం, వీరమాల జైబాబు, చిన్న గొంతయ్య, చింత శ్రీను అనే నలుగురు వ్యక్తులు వాగులో గల్లంతయ్యారు.గల్లంతైనవారిలోఒక మృతదేహం దొరికగా మిగతా వారి కోసం సహాయక చర్య ముమ్మ రం చేయాలని రంపచోడవరం ఎమ్మెల్యే శిరీష దేవి, ప్రత్తిపాడు నియోజకవర్గం ఎమ్మెల్యే సత్యప్రభ అధికారులను ఆదేశించారు.

# స్పోర్ట్స్ మీట్‌ల నిర్వహణ అభినందనీయం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** నిత్యం చదువులలో బిజీబిజీగా ఉండే నారాయణ విద్యాసంస్థ విద్యార్థులకు ప్రతిఏటా క్రమం తప్పకుండా స్పోర్ట్స్ మీట్లను నిర్వహించడం అభినందనీయం అని జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి శ్రీనివాస్ పేర్కొన్నారు. కాకినాడ ఎన్.ఎఫ్.సి.ఎల్.రోడ్‌లో గల జిల్లా క్రీడామండలి మైదానంలో నారాయణ స్కూల్స్ కాకినాడ జోన్ క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. కార్యక్రమానికి నారాయణ స్కూల్స్ ఎ.జి.ఎం. రాఘవేంద్రరావు అధ్యక్షత వహించగా జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి శ్రీనివాస్ ముఖ్యఅతిథి గాను, రాష్ట్ర పి.ఇ.టి. అసోసియేషన్ అధ్యక్షులు లంక జార్జీ విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా తొలుత ముఖ్యఅతిథి డి.ఎస్.డి.ఒ. శ్రీనివాస్ జాతీయ జెండాను ఎగురవేయగా రాష్ట్ర పి.ఇ.టి. అసోసియేషన్ అధ్యక్షులు లంక జార్జి నారాయణ స్కూల్స్ జెండాను ఎగురవేసారు. స్కూల్ విద్యార్థులు మార్చ్ ఫాస్ట్ నిర్వహించగా ముఖ్యఅతిథి శ్రీనివాస్ గౌరవ వందనం స్వీకరించారు. విద్యార్థులు క్రీడా జ్యోతిని తీసుకురాగా డి.ఎస్.డి.ఒ. క్రీడా జ్యోతిని వెలిగించి పోటీలను ప్రారంభించారు. స్కూల్స్ డీన్ మూర్తి, పోటీలలో పాల్గొన్న విద్యార్థులతో క్రీడా ప్రతిజ్ఞను చేయించారు. ఎ.జి.ఎం. రాఘవేంద్రరావు పోటీలను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించి రంగురంగుల బెలూన్స్ ను గాలిలోకి విడిచి పెట్టారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి డి.ఎస్.డి.ఒ. శ్రీనివాస్ మాట్లాడుతూ క్రీడల ద్వారానే ఆల్‌రౌండ్ డెవలప్‌మెంట్ ఉంటుందని గుర్తించిన నారాయణ విద్యా సంస్థ ప్రతిఏటా క్రీడా పోటీలను నిర్వహించడం అభినందనీయం అన్నారు. రాష్ట్ర పి.ఇ.టి. అసోసియేషన్ అధ్యక్షులు లంక జార్జీ మాట్లాడుతూ పరీక్షలలో మంచి ఫలితాలను సాధించేందుకు పోటీపడే నారాయణ విద్యాసంస్థలు చిన్నారులకు క్రీడా పోటీలను నిర్వహించడం అభినందనీయం అన్నారు. నారాయణ స్కూల్స్ స్టేట్ స్పోర్ట్స్ డైరెక్టర్ వినయ్ మాట్లాడుతూ నారాయణ విద్యా సంస్థల చిన్నారులు స్టేట్ నేషనల్ ఇంటర్ నేషనల్ కాంపిటీషన్లలో మెడల్స్ ను సాధించారన్నారు. అనంతరం చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక పోటీలు అందరిని విశేషంగా ఆకట్టుకున్నాయి. పోటీలలో విజేతలకు ఎ.జి.ఎం. రాఘవేంద్రరావు, అతిధులు బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థల డి.జి.ఎం. కృష్ణ, అకడమిక్ డీన్ చలపతి, నారాయణ స్కూల్స్ జోనల్ కో-ఆర్డినేటర్ సుంకర మూర్తి, సప్తూర, రామతులసీ, హెచ్.ఆర్. సుభద్రదేవి, నారాయణ స్కూల్స్ ప్రిన్సిపాల్స్ షర్మిల, కవిత, రవికిషోర్, విఠల్, కాకినాడ జోన్. నారాయణ స్కూల్స్ పి.ఇ.టి.లు స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు.

## 10న పాఠశాలల ఆయాల, స్వీపర్ల సంఘం రాష్ట్ర రెండవ మహాసభ

**ఏలూరు,మేజర్ న్యూస్:** ఈనెల 10వ తేదీన ఏలూరు స్ఫూర్తి భవన్లో జరిగే ప్రభుత్వ పాఠశాలల, స్వీపర్స్, ఆయాల సంఘం (ఏఐటీయూసీ) రాష్ట్ర 2వ మహాసభ ను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు కే.బుచ్చిబాబు చాట్ల పుల్లారావు కోరారు. పాఠశాలల ఆయాలకు నాలుగు నెలల పెండింగ్ జీతాలు విడుదల చేయాలని,108 జీవో ప్రకారం వీరికి కనీస వేతనం 11,500 ఇవ్వాలని, నెలలో ఒకరోజు సెలవు ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. 2018,2019కి సంబంధించిన పాత బిల్లులు వెంటనే విడుదల చేయాలని కోరారు.వీరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి గుర్తింపు కార్డులు ఇవ్వాలని,పీఎఫ్,ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, సంవత్సరానికి రెండు జతలు యూనిఫామ్ ఇవ్వాలని కోరుకున్నట్టు తెలిపారు. స్కూల్ స్వీపర్స్, ఆయాల సంఘం రాష్ట్ర రెండవ మహాసభలో చర్చించి భవిష్యత్తు కార్యక్రమం రూపొందించడం జరుగుతుందని వారు తెలిపారు.

## పైడిపల్లి గ్రామంలో మహిళపై అత్యాచారయత్నం

**తణుకు, మేజర్ న్యూస్:** తణుకు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో పైడిపల్లి గ్రామంకు చెందిన ఒక మహిళ పై అదే గ్రామానికి చెందిన కూరపాటి దిలీప్ కుమార్ అను వ్యక్తి అసభ్యకరంగా ప్రవర్తించాడు. ఆమె ఇంట్లోనికి ప్రవేశించి ఆమెపై అత్యాచారం చేయడానికి ప్రయత్నించినట్లుగా రిపోర్ట్ ఇవ్వడంతో సదర్ రిపోర్టుపై తణుకు రూరల్ ఎస్సై ఏజీఎస్ మూర్తి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ముగ్గురు రెవెన్యూ ఉద్యోగుల సస్పెన్షన్

మొదటిపేజి తరువాయి

కుమార్‌ను పెనుగొండ తహసిల్దార్ కార్యాలయానికి బదిలీ చేస్తూ గురువారం రాత్రి పొద్దు పోయాక ఉత్తర్వులు జారీ చేశారు. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఉద్యోగులు నిబద్ధతతో పనిచేయాలని,సకాలంలో ఫైల్స్ క్లియర్ చేయడంతో పాటు,ప్రజల ఆర్థిక ప్రయోజనాలను కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్క ఉద్యోగిపై ఉందని ఈ సందర్భంగా తెలిపారు.

## గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చట్ట రీత్యా నేరం

మొదటిపేజి తరువాయి

నిర్వహించాలన్నారు. జిజిహెచ్‌లో నవజాత శిశువుల ఐసియు ఏర్పాటుకు అవసరమైన మౌలిక సదుపాయాలతో ప్రతిపాదనలు నివేదించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని, అటువంటి పరీక్షలు చేసిన వారికి చేయించుకున్నవారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.

గర్భస్థ శిశువును కాపాడాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. పీసి పీఎన్ డిటి చట్టం అమలుతీరు, స్కానింగ్ కేంద్రాల రిజిస్ట్రేషన్ రెన్యూవల్, డెకాయ్ ఆపరేషన్లు, ఆకస్మిక తనిఖీలను ఎన్‌జివోల ప్రతినిధుల సమన్వయంతో సంబంధిత అధికారులు ముమ్మరం చేయాలన్నారు.

సమావేశంలో అదనపు ఎస్పీ ఎన్. సూర్యచంద్ర రావు, జిల్లా రెడ్‌క్రాస్ సంస్థ చైర్మన్ బి.వి.కృష్ణారెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.ఎస్.శర్మిష్ట,డిసిహెచ్ఎస్ డా.పాల్ సతీష్,ఐసిడిఎస్ పిడి కె.పద్మావతి, డిఇఒ వెంకటలక్ష్మీ, డిసిపివో డా.సూర్యచక్రవేణి, జిజిహెచ్ ఆర్ఎంఒ సిహెచ్ శ్రీనివాసరావు, ఆరోగ్యశ్రీ జిల్లా కో-ఆర్డినేటర్ డా.రాజీవ్, పలువురు వైద్యులు, ఎన్ జివోలు పాల్గొన్నారు.

## సర్వీస్ రోడ్లు,ఫ్లై ఓవర్లు, కల్వర్టు పనులు తక్షణమే చేపట్టాలి

మొదటిపేజి తరువాయి

ఎగుమతులు,చేపలకు వేసే దాణారవాణాకు భారీవాహనాల రద్దీ దృష్ట్యా కైకలూరు నియోజకవర్గంలోని వడ్లమన్నాడు- పెదలంక వయా గురువాయపాలెం, సంతోషపురం, భాస్కరావుపేట, పెదలంక రహదారి,ఎస్ హెచ్ -304,ఎస్ హెచ్ 231 పరిధిలోని వడలి- తాడినాడ,భీమవరం- గుడివాడ, కైకలూరు- కలిదిండి రహదారుల విస్తరణ, అభివృద్ధికి సిఆర్ఐఎఫ్ పథకం కింద రూ.289.00 కోట్లు మంజూరు చేయాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విన్నవించారు. తాను చేసిన విజ్ఞప్తులకు కేంద్ర రోడ్లు రవాణా రహదారుల మంత్రిత్వ శాఖ కార్యదర్శి ఉమా శంకర్ సానుకూలంగా స్పందించారని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు.

# సరిపల్లిలో న్యాయ విజ్ఞాన సదస్సు




నర్సాపురం రూరల్,మేజర్ న్యూస్: జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం సరిపల్లి గ్రామ సచివాలయం నందు నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సు కు నర్సాపురం మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్ 10వ అదనపు జిల్లా జడ్జి ఆదేశాల మేరకు కమిటీ సభ్యులు, న్యాయవాది చల్లా దానయ్య నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ చట్టాల పై అవగాహన కలిగి ఉండాలనీ, అందరికీ సమన్యాయం అందించాలనే ఉద్దేశంతో 1987లో ప్రజా ప్రయోజనాల కొరకు ఏర్పడిన న్యాయ సేవాధికార సంస్థ ముఖ్యోద్దేశం అయిన లోక్ అదాలత్, ఉచిత న్యాయ సహాయం, న్యాయ విజ్ఞాన సదస్సులు వీటి ద్వారా కక్షిదారులకు కలిగే ఉపయోగాలు వివరించారు. మరో సభ్యులు , న్యాయవాది వై.డి.ఫణికర్ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ అమలు చేస్తున్న నల్సా 10 పథకాలు, ఉచిత న్యాయ సహాయం పొందడానికి కావాల్సిన అర్హతలు,నవంబర్ 2023 నుండి అక్టోబర్ 2024 వరకు నిర్వహించిన 4 జాతీయ లోక్ అదాలత్‌ల ద్వారా దాదాపు 448 ఆయా కోర్ట్ లలో పెండింగ్‌లో ఉన్న సివిల్,క్రిమినల్,చెక్ బౌన్స్ , కుటుంబ తగాదాలు,ఎక్సైజ్ కేసులలో ఉభయ కక్షి దారులకు సమన్యాయం అందించారు.97 ప్రీ లిటిగేషన్ కేసులు రాజీచేయడం జరిగిందన్నారు.12 కేసులలో ఉచిత న్యాయ సహాయం అందించినట్లు,97 న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహించినట్లు,20 గ్రామాలలో పారా లీగల్ వాలంటీర్ల ద్వారా లోక్ అదాలత్ ప్రాముఖ్యత గురించి ప్రచారం నిర్వహించినట్లు తెలిపారు. సుమారు 5 కోట్ల 55 లక్షలు విలువ చేసే కేసులలో అవార్డులను జారీ చేశారు.

ఈ కార్యక్రమానికి లీగల్ సర్వీసెస్ సభ్యులు సి.హెచ్ దానయ్య నాయుడు, వై.డి ఫణికర్ ,వై.సతీష్,ప్యానల్ న్యాయ వాదులు చిట్టి పద్మజ,ఆనందబాబు,న్యాయవాది శ్రీధర్, రూరల్ ఎ.ఎస్.ఐ, సచివాలయం కార్యదర్శి మోహన్ రావు సిబ్బంది,డ్వాక్రా మహిళలు, పి.ఎల్.వి ఎం.ప్రభాకర రావు పాల్గొన్నారు.

## మహిళలు స్వయంకృషితో అభివృద్ధి చెందాలి

### – ఆర్డీవో దాసి రాజు




నరసాపురం రూరల్,మేజర్‌న్యూస్ : ప్రభుత్వం ద్వారా అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసు కుని మహిళలు స్వయంకృషితో అభివృద్ధి చెం దాలని ఆర్డీవో దాసి రాజుఅన్నారు.శుక్రవారం మండల ంలోని రుస్తుం బాధ పంచాయతీలో గల హస్తకళల ఎగుమతి ప్రోత్సాహక సంస్థ (ఈపిసిహెచ్) – అంతర్జాతీయ లేస్ ట్రేడ్ సెంటర్లో నిర్వహించిన క్రోచెట్ లేస్ క్రాఫ్ట్ డిజైన్ ప్రోగ్రాం, డెవలప్‌మెంట్ వర్క్‌షాప్ను ఆయన ప్రారంభించారు. ఈ శిక్షణ 25 రోజుల పాటు నిర్వహించనున్నారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ క్రోచెట్ లేస్ క్రాఫ్ట్ పై శిక్షణ తీసుకుంటున్న మహిళలు స్వయంకృషితో అభివృద్ధి చెందేందుకే కేంద్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందన్నారు. అంతర్జాతీయ లేస్ ట్రేడ్ సెంటర్ కన్వీనర్ కలవకొలను నాగ తులసి రావు మాట్లాడుతూ ఐఎల్ టిసి ఏర్పాటుతో లేస్ అల్లికలు మహిళల ఆర్థిక స్థితిగతులు మార్పులు వచ్చాయన్నారు .ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ అపర్ణ లక్ష్మి,వీరస్వామి,రామ్ చంద్రుడు, ఇతర లేస్ ఎగుమతిదారులు,రవీంద్ర గౌతమ్, సుగుణ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## అఖండ అన్న సమారాధన



నరసాపురం,మేజర్ న్యూస్ : పట్టణంలోని 7వ వార్డులో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు ఇంటి వద్ద సుమారు 135 సంవత్సరాల చరిత్ర గల శ్రీ శ్రీ శ్రీ పుంతల ముసలమ్మ అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం జరిగిన అఖండ అన్న సమారాధననిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్, కొవ్వలి ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ నిమ్మకాయల నీలిమప్రారంభించారు. భక్తులు, పరిసర ప్రాంత గ్రామాల నుండి పెద్ద ఎత్తున అన్న సమారాధనలో పాల్గొన్నారు. కోటిపల్లి వెంకటేశ్వరరావు, గుగ్గిలపు బుజ్జి,కోటిపల్లి రాంబాబు, చినిమిల్లి త్రిమూర్తులు, గంటా సత్యనారాయణ,కోటిపల్లి దొరయ్య, కోటిపల్లి బ్రహ్మానందం, కొవ్వలి ఫాలోవర్స్, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# 9 మంది బాలికలకు నగదు, జ్ఞాపిక, ప్రశంసా పత్రాలు



భీమవరం,మేజర్‌న్యూస్: అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా వివిధ పోటీల్లో పాల్గొని గెలుపొందిన 9 మంది బాలికలకు నగదు, జ్ఞాపిక, ప్రశంసా పత్రాలను అందజేసి, అభినందించిన జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి..అక్టోబర్ 11అంతర్జాతీయ బాలికల దినోత్సవం"ను పురస్కరించుకుని జిల్లాలో వివిధ ఉన్నత పాఠశాలలో వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖనం పోటీల్లో పాల్గొని గెలుపొందిన 9మంది బాలికలకు 30 వేల రూపాయలు నగదు, జ్ఞాపికలను ప్రశంసా పత్రాలను శుక్రవారం కలెక్టరేట్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చే అందజేయడం జరిగింది. వ్యాసరచన పోటీలలో భీమవరం పి యస్ యం యంపి యల్ ఉన్నత పాఠశాల ఎనిమిదో తరగతి చదువుచున్న చిరంజీవి బి.సుభాషిణి ప్రథమ బహుమతిగా రూ.5 వేలు, పెనుమంట్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 9వ తరగతి చదువుతున్న యం.మెగావర్షిత ద్వితీయ బహుమతిగా రూ.3 వేలు, భీమవరం డాక్టరు బి.వి.రాజు యంపియల్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న ఏ.కరుణ కుమారి తృతీయ బహుమతిగా రూ.2 వేలు గెలుపొందారు. వక్తృత్వ పోటీలలో పెనుమంట్ర మండలం మామిడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొమ్మిదో తరగతి విద్యార్థి సిహెచ్ రేణుక ప్రథమ బహుమతిగా రూ.5 వేలు,భీమవరం పిఎస్ఎమ్ ఎంపీయల్ హైస్కూలు తొమ్మిదో తరగతి విద్యార్థి వై.అనిత ద్వితీయ బహుమతిగా రూ.3 వేలు, భీమవరం పిఎస్ఎమ్ ఎంపీయల్ హైస్కూలు ఎనిమిదవ తరగతి విద్యార్థి యన్.మధు ప్రియ తృతీయ బహుమతిగా రూ 2 వేలు గెలుపొందారు. చిత్రలేఖనంలో తణుకు మండలం పైడిపర్రు జిల్లా పరిషత్ హై స్కూల్ తొమ్మిదో తరగతి విద్యార్థి జి.దివ్య లహరి ప్రథమ బహుమతిగా రూ.5 వేలు, ఇరగవరం మండలం కంతేరు జిల్లా పరిషత్ హై స్కూల్ 10వ తరగతి విద్యార్థి యం.రాజేశ్వరి ద్వితీయ బహుమతిగా రూ.3 వేలు, తణుకు మండలం పైడిపర్రు జిల్లా పరిషత్ హైస్కూలు తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థి జె.ఉమా నిఖిల తృతీయ బహుమతిగా రూ.2 వేలు గెలుపొందడం జరిగింది. ప్రైజ్ మనీని సంబంధిత విద్యార్థి ఖాతాలో నేరుగా జమ అవుతాయి. ఈకార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.డి మహేశ్వరరావు, డిప్యూటీ డెమో పి.అనంతలక్ష్మి, జిల్లా హెల్త్ ఎడ్యుకేటరు వి.యస్ ఆర్.కె. కళ్యాణి కుమారి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## కారు ఢీకొనడంతో వృద్ధుడు మృతి



ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్: మండలంలోని తిమ్మాపురం గ్రామంలో పెట్రోల్ బంకు వద్ద గురువారం సాయంత్రం ఏపీ 37 సి యమ్ 6336 నెంబర్ గల కారు ద్వారకాతిరుమల నుండి భీమడోలు వైపు వెళుతూ టీవీఎస్ ఎక్సెల్ బండి పై వెళుతున్న వెళుతున్న ఇందేటి వెంకట్రావు (58) అనే వ్యక్తిని బలముగా ఢీకొనడంతో తలకు బలమైన గాయం కావడంతో స్థానికులు సహాయంతో అంబులెన్స్‌లో హుటా హుటిన ఏలూరు ఆశ్రమం హాస్పిటల్లో జాయిన్ చేశారు. చికిత్స పొందుతూ వెంకటేష్ మరణించాడు. శుక్రవారం ఉదయం మృతుడు కుమారుడు ఇదేంటి సురేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుదీర్ తెలిపారు.

## సిపిఎం ప్రజా పోరు పోస్టర్ ఆవిష్కరణ



నరసాపురం,మేజర్ న్యూస్: సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నవంబర్ 8 నుండి 14 వరకు ప్రజా సమస్యల పరిష్కారానికై ప్రజా పోరు నిర్వహిస్తున్నామని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బి బలరాం తెలిపారు. శుక్రవారం స్థానిక మీరా గ్రంథాలయంలో ప్రజ పోరు పోస్టర్లను విడుదల చేశారు.ఈ సందర్భంగా బలరాం మాట్లాడుతూ అధిక ధరలు, నిరుద్యోగం సమస్య,మహిళలు, చిన్నపిల్లలు, దళితులపై అత్యాచారాలు కట్టాలని, జమిలీ ఎన్నికలు ప్రజాస్వామ్య వ్యవస్థకు రాష్ట్రాల హక్కులకు భంగం వాటిల్లుతుందని అన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటుకరణ వంటి ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా నవంబర్ 8 వ తారీకు నుంచి 14 తారీకు వరకు జిల్లాలో ప్రజా పోరు పేరుతో ఇంటింటికి ప్రచార కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ప్రజలన్నీ చైతన్యపరిచి సమీకరించి 15వ తేదీన మండల కార్యాలయాల వద్ద ఆర్డీవో కార్యాలయాల వద్ద జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని బలరాం తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు జె ఎన్ వి గోపాలం,కవురు పెద్దిరాజు, బూసి కళ్యాణి,పట్టణ కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఛాంబర్స్‌లో ఘనంగా కార్తీక మాస దీపోత్సవం వేడుక



పాలకొల్లు,మేజర్ న్యూస్: స్థానిక బిఆర్ ఆర్అండ్‌జి కే ఆర్ చాంబర్స్ కళాశాలలో నేడు కార్తీక మాసం దీపోత్సవం వేడుక ఘనంగా నిర్వహించారు.కార్తీకమాసంలో అర్చనలు అభిషేకాలతో పాటునదిస్నానం,ఉపవాసం, దీపారాధన, సాలగ్రామపూజ,వన సమారాధనలు ఆచరించదగ్గ విధులు.ఈ విధులలో భాగంగా ఛాంబర్స్ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో విద్యార్థిని విద్యార్థులు అందరూ వెయ్యి దీపాలు కార్తీక మాస దీపోత్సవం నిర్వహించడం జరిగింది. కళాశాల చైర్మన్ కె.వి.నరసింహారావు మాట్లాడుతూఈమాసం దీపారాధనకి ప్రశస్తమైనదని అన్నారు.ఈకార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కె.రామరాజు,కళాశాల అకాడమిక్ అడ్వైజర్స్ డాక్టర్ ఏబీఎన్ మూర్తి ,ఎన్. సీతారామారావు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# జన్మనిస్తూ తల్లి ,శిశువు మరణించ కూడదు

- లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించినా, ప్రోత్సహించినా కఠిన చర్యలు
- పరీక్షలు చేసే ల్యాబ్‌లు,ఆసుపత్రులపై గట్టి నిఘా పెట్టాలి



**భీమవరం,మేజర్‌న్యూస్:**మాతా, శిశు మరణాలు నూరు శాతం నిరోధానికి గట్టి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం స్థానిక కలెక్టరేటు వశిష్ట కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి అధ్యక్షతన మాతృ మరణాలు మరియు శిశు మరణాలు,గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం అమలు, సంతాన సాఫల్య కేంద్రాలుపై జిల్లా అదనపు ఎస్పీ వి.భీమారావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. జిల్లాలో కొత్తగా 4 మంది అల్ట్రా స్కానింగు సెంటర్ల ఏర్పాటుకు దరఖాస్తు చేసుకోగా, భీమవరం, పాలకొల్లు, తణుకు, నరసాపురం స్కానింగు సెంటర్లను ఆమోదించడం జరిగింది. ప్రతి ఐదు ఏళ్లకు ఒకసారి స్కానింగు సెంటర్లు రెన్యూవల్ కోసం వచ్చిన దరఖాస్తుల్లో భీమవరం, పాలకొల్లు, తణుకు, నరసాపురం స్కానింగ్ సెంటర్ల దరఖాస్తులను ఆమోదించడం జరిగింది. స్కానింగు సెంటర్లు సవరణలు కోసం ఆకివీడు నుండి రెండు, భీమవరం నుండి 2, నరసాపురం నుండి 2మొత్తం ఆరు సెంటర్లును ఈరోజు జరిగిన సమావేశంలో ఆమోదించారు.సంతాన సాఫల్య కేంద్రంకు నరసాపురం నుండి వచ్చిన ఒక్క ధరఖాస్తును ఆమోదించారు. జూలై నుండి సెప్టెంబరు వరకు సంభవించిన మాతృ మరణాలలో యలమంచిలి మండలం మేడపాడు,పెంటపాడు మండలం ముదునూరు నుండి నమోదైన రెండు కేసులను విచారించారు.

జూలై నుండి సెప్టెంబరు వరకు4శిశు మరణాలు జరుగగా భీమవరం మండలం తుందుర్రు, పెనుమంట్ర మండలం మార్టేరు,తాడేపల్లిగూడెం మండలం మాధవరం, యలమంచిలి మండలం దొడ్డిపట్ల గ్రామాల బాధిత కుటుంబ సభ్యులు, వైద్యాధికారులు, సూపర్వైజర్లు, ఆశా వర్కర్లతో మాతృ మరణాలు, శిశు మరణాలపై విచారణ చేసి జిల్లా కలెక్టరు తగు సూచనలు జారీ చేశారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఐఎంఈ, పోలీసు టీమ్‌లుగా ఏర్పడి డెకాయ్ ఆపరేషన్ లను నిర్వహించాలని జిల్లా కలెక్టరు ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ వి.భీమారావు,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.డి.మహేశ్వరరావు, డిసిహెచ్ డా.పి.సూర్య నారాయణ, జిల్లా ఐసిడియస్ అధికారి బి.సుజాతా రాణి, ప్రభుత్వ, ప్రైవేటు వైద్యాధికారులు, ఐఆర్సియస్ చైర్మన్ డా. ఎం.ఎస్.వి.ఎస్ బద్రి రాజు, కమిటీ సభ్యులు, జిల్లా ప్రజారోగ్య నర్సింగు అధికారి జి.వెంకట రత్నం, డిప్యూటీ డెమో పి.అనంతలక్ష్మి, జిల్లా హెల్త్ ఎడ్యుకేటరు వి.యస్ ఆర్.కె. కళ్యాణి కుమారి, బాధిత కుటుంబాలు,సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# అతి వేగంగా వెళ్లినా, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోయినా చర్యలు

– సీఐ ఎం.రవీంద్ర నాయక్, ఎస్సై కుటుంబరావు



**చింతలపూడి,మేజర్‌న్యూస్:** వాహనాలు అతి వేగంగా వెళ్లినా, ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించకపోయినా, కఠిన చర్యలు తప్పవని సీఐ ఎం.రవీంద్ర నాయక్ హెచ్చరించారు. పట్టణంలో సీఐ కార్యాలయం వద్ద లారీ అసోసియేషన్‌తో ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా అవగాహనా సదస్సు నిర్వహించారు. మద్యం తాగి వాహనాలు నడిపితే,డ్రంక్ అండ్ డ్రైవింగ్‌లో పట్టుకొని 6నెలలు జైలు శిక్ష,లారీ సిజ్ చేయాలనీ కోరారు. తడికలపూడి,ద్వారకాతిరుముల నుంచి వచ్చేలారీ వాహనాలు అతివేగంగా వస్తున్నాయి,వాటి వల్లనే ప్రమాదాలు జరుగుతున్నాయి, వాటినే అరికట్టాలి. డ్రైవర్‌లు మధ్యంతాగివాహనాలు నడుపుతున్నారు, అటువంటి వారిని వదిలి పెట్టవద్దు.

సాయిబాబా, అయ్యప్ప గుడి వద్ద లైటింగ్ ఏర్పాటుచేయాలి.లైటింగ్‌లేకపోవటం వల్లనప్రమాదాలు జరుగుతున్నాయి. గత ప్రభుత్వంలో సెంట్రల్ లైటింగ్ లేకుండా వేయలేదు అన్నారు. ఈ సందర్భంగా సీఐ రవీంద్ర మాట్లాడుతూ సాయంత్రం 5 గంటల నుండి 7 గంటల వరకు హెవీ వాహనాలకు నిలుపుదల చేయాలి. స్పీడ్ లిమిట్స్ లో ఉండాలి, పర్మిట్ ఉన్న లారీలు మినీ బైపాస్ కీ నుండి కచ్చితంగా మళ్లీంచాలి.హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తాం,నో ఎంట్రీ బోర్డులు ఏర్పాటు చేస్తున్నాం. ఉదయం 8 నుండి 10 వరకు ట్రాఫిక్ క్లియర్ వరకు ఉండాలి. ఎస్సై కుటుంబరావు మాట్లాడుతూ,ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని లేకుంటే వాటిని ఉల్లంఘించిన వారిపై జరిమానా తప్పదుహెవీ వాహనాలు దారి మళ్లీంచి, మినీ బైపాస్ మీదుగా వెళ్లాలి.ఉదయం సాయంత్రం,పాఠశాలలు నుంచివిద్యార్థులు వచ్చేటప్పుడు,వాహనాలు నెమ్మదిగా వెళ్ళాలి, చింతలపూడి నగర పంచాయతీకి రాగానే,వాహనాలన్నీ స్పీడ్ లిమిట్‌లో ఉండాలి.

# విద్యార్థులు ఆటలలో కూడా రాణించాలి : జిల్లా కలెక్టర్ నాగరాణి



**భీమవరం,మేజర్‌న్యూస్:** భీమవరం ఎస్.సి.హెచ్.బి.ఆర్.ఎం ఉన్నత పాఠశాలలోరాష్ట్ర అంతర్ జిల్లాల 68వస్కూల్ గేమ్స్ అండర్ 14,17,19 బాల బాలికల రోప్ స్కిప్పింగ్, మాల్కంబ్ టోర్నమెంట్ – 2024–25ను శుక్రవారం జిల్లా కలెక్టర్ చదలవాడనాగరాణి చేతుల మీదుగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ విద్యార్థులు అన్ని అంశాలలో రాణించాలని, ముఖ్యంగా చదువుతోపాటు క్రీడలను అభ్యసించాలన్నారు.మానసిక ఆరోగ్యంతో పాటు,శారీరక దారుఢ్యం క్రీడల ద్వారా సాధ్యం అన్నారు. ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఏదైనా ఆటను అభ్యసిస్తే భవిష్యత్తులో గొప్ప క్రీడాకారులుగా రాణించగలరన్నారు. ఓడిన, గెలిచిన ఒకేస్ఫూర్తితో ఉండాలని,అప్పుడే విజయం వరిస్తుందన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. భీమవరంలో జరుగుచున్న ఆటల పోటీలలో 26 జిల్లాల నుండి సుమారు 650మంది విద్యార్థులు పాల్గొంటున్నారని తెలుపుతూ, వీరందరినీ జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినంది ంచారు. అనంతరం వివిధ జిల్లాల విద్యార్థులచే ప్రదర్శింప బడిన రోప్ మాల్కంబ్, పోల్ మాల్కంబ్, రోప్ స్కిప్పింగ్‌లను జిల్లా కలెక్టర్ తిలకించి వారిని అభినంది ంచారు.ఈ కార్యక్రమంలో స్కూల్‌గేమ్స్‌ఫెడరేషన్ జిల్లా సెక్రెటరీ పిఎంఎస్ మల్లేశ్వర రావు,జిల్లా విద్యాశాఖఅధికారి ఇవివిఎన్‌ఎస్‌ఎస్‌ఎస్ బివిఎల్ నారాయణ, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జిపిసి రాజశేఖర్ రాజు, డివి రామభద్రరాజు, ఫిజికల్ డైరెక్టర్ బి.గంగా మహేష్, అండర్ 14,17స్కూల్ గేమ్స్ సెక్రటరీ కె.అలివేలుమంగ, అండర్ 19 కె.జయరాజు, ఎస్‌ఏపి ఈ ప్రెసిడెంట్ బి.జాన్సన్, సెక్రటరీ ఎండి కుద్దూస్, డిఎన్‌ఆర్ కాలేజీ అసోసియేషన్ ప్రెసిడెంట్ గోకరాజు వెంకట నరసింహారాజు, సెక్రటరీ గాదిరాజు సత్యనారాయణ రాజు, స్కూల్ కరస్పాండెంట్ కూనప రాజు రామకృష్ణంరాజు,హెచ్‌ఎం బి.శ్రీనివాసరావు, ఎంఈఓ1అండ్2 ఎన్.శ్రీని వాస్, వేంద్ర వెంకటేశ్వరరావు,26జిల్లాల నుండి విద్యార్థులు, వారితల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీలో ప్రత్యేక డిఎస్సి నోటిఫికేషన్ ఇవ్వాలి

– ఆదివాసీ నిరుద్యోగుల ఐక్య కార్యాచరణ కమిటి ఎమ్మెల్యేకు వినతి




**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్:** షెడ్యూల్డ్ ఏరియాలో స్థానిక ఆదివాసీ నిరుద్యోగులకు నూరుశాతం ఉద్యోగ రిజర్వేషన్ కల్పించి న్యాయం చేయాలని ఆదివాసీ నిరుద్యోగుల ఐక్య కార్యాచరణ కమిటీ శుక్రవారం శాసన సభ్యుల నివాసంలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు పాడేరు సభలో ప్రకటించిన హామీని తక్షణమే అమలు చేయాలని అన్నారు. ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన మెగా డిఎస్సిలో ఏజెన్సీ ప్రాంత ఆదివాసీ నిరుద్యోగులకు అన్యాయం జరిగిందని అన్నారు. శాసన సభ్యులు చిర్రి బాలరాజు మాట్లాడుతూ ఈ సమస్యపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఏజెన్సీ ప్రాంత ఎమ్మెల్యే లతో చర్చించి ఆదివాసీ యువతకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ బృందంలో ఆదివాసీ నిరుద్యోగ ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు తెల్లం రామకృష్ణ, కారం ధారయ్య, సరియం రామ్మోహన్, సోయం చంద్రరావు, దర్ముల రమేష్,తెల్లం దుర్గారావు,పోలోజు నాగేశ్వరావు,కారం భాస్కర్,బన్నే వినోద్, కట్టంనాగేశ్వరావు,మడివి దుర్గారావు,కుంజా నవీన్, బంధం అర్జున్,కె కిరణ్,ఈ భూషణం,టి.బాబురావు,కె దావీదు,కట్టం ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

## మర్రితిప్ప,దర్భ రేవు గ్రామాల్లో రేషన్ షాపులు తనిఖీ



**నర్సాపురం రూరల్,మేజర్ న్యూస్ :** మండలంలోని మర్రితిప్ప, దర్భ రేవు గ్రామాల్లో శుక్రవారం తహసిల్దార్ టి రాజరాజేశ్వరి ఆధ్వర్యంలో పలు రేషన్ షాప్ లను తనిఖీ చేశారు.ఈ తనిఖీలలో దర్భరేవుకి చెందిన 46 రేషన్ షాపు ఒడుగు లావణ్య, మర్రితప్ప గ్రామానికి చెందిన మన్నె రామకృష్ణకు చెందిన 47వ రేషన్‌షాపు ఈ రెండుషాపులలో బియ్యం భారీ వత్యాసములను కనుగొని సదరు డీలర్లపై 6ఏ కేసును నమోదు చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ రాజరాజేశ్వరి మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజల కొరకు,పేద ప్రజల సంక్షేమం కొరకు ఎంతో ధనమును హెచ్చించి ఇస్తున్న నిత్యవసర వస్తువుల పంపిణీలో డీలర్లు అలసత్వం వహిస్తే సహించేది లేదని, అలాంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ ఐవివిసత్యనారాయణ,ఆర్ఐలక్ష్మీనారాయణ ఆర్వోలు పాల్గొన్నారు.

## రైతు బజార్‌ను పరిశీలించిన కమిషనర్



**నరసాపురం,మేజర్ న్యూస్ :** మున్సిపల్ కమిషనర్ ఎం అంజయ్య శుక్రవారం6వ వార్డులో ఉన్న రైతుబజార్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రైతు బజార్‌లో ప్రతి వ్యాపారి వద్దకు వెళ్లి అక్కడ సమస్యలను అడిగి తెలుసుకున్నారు.రైతు బజార్ వ్యాపారస్తులు, ప్రజలు కలిసి కమిషనర్ వారికి రైతుబజార్‌లో సమస్యలను చెప్పుకున్నారు. మంచినీరు,బాత్ రూములు,సమస్య చాలా ఇబ్బందిగా ఉందన్నారు. కమిషనర్ వెంటనే రైతు బజార్ లోని సమస్యలను సంబంధిత అధికారులు దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను వెంటనే పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రైతు బజార్లో పాడైపోయిన బాత్రూమ్‌లను పరిశీలించారు.

# దాట్ల పద్మనాభ రాజుసేవలు చిరస్మరణీయం



**ఏలూరు, మేజర్ న్యూస్:** శాంతి - స్నేహ సంఘాల జిల్లా నాయకులు దాట్ల పద్మనాభ రాజు 26వ వర్ధంతి సభ శుక్రవారం ఉదయం ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయం కపర్ది భవన్ లో జరిగింది తొలుత పద్మనాభ రాజు చిత్రపటానికి ట్రస్ట్ కార్యదర్శి కడుపు కన్నయ్య పూల మాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే మాట్లాడుతూ కామ్రేడ్ పద్మనాభ రాజు అఖిలభారత శాంతి సంఘీభావ సంస్థ, ఇండో- సోవియట్ యూనియన్ కల్చరల్ సొసైటీ సంఘాలకు జిల్లా నాయకులుగా పనిచేసి జిల్లాలో శాంతి - స్నేహ సంఘాలను బలోపేతం చేశారని పేర్కొన్నారు 1980వ దశకంలో అమెరికా రష్యాల మధ్య జరుగుతున్న ప్రచ్ఛన్న యుద్ధానికి వ్యతిరేకంగా పద్మనాభ రాజు గ ఆయన సహచరులు డాక్టర్ వేగుంట పరాత్పర రావు ప్రముఖ న్యాయవాదులు పీహెచ్‌వి సోమయాజులు జిల్లావ్యాప్తంగా విద్యార్థులను, ఉపాధ్యాయులను, ఉద్యోగులను సమీకరించి వద్దు వద్దు యుద్ధం - కావాలి ప్రపంచ శాంతి అంటూ ప్రపంచ శాంతి కోసం సభలు,సమావేశాలు , ర్యాలీ లు నిర్వహించారని తెలిపారు. పద్మనాభ రాజు ట్రస్ట్ కార్యదర్శి కడుపు కన్నయ్య, ఏఐటీయూసీ సీనియర్ నాయకులు బి వివిఎస్ రావు మాట్లాడుతూ శాంతినగర్ రేట్ పెయర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా శాంతినగర్ అభివృద్ధికి విశేషమైన కృషి చేశారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా గాయకులు తమ్మ విశ్వేశ్వరరావు అభ్యుదయ గీతాలను ఆలపించారు. ఈ సభలో పాల రామకృష్ణ, విక్టర్, దుగ్గిపోగు రాజులాల్, పోతురాజు, రంగారావు, సిఆర్ ఆర్ కాలేజ్ వాకర్స్ పలువురు పాల్గొన్నారు.

## జె అండ్ జె కరుణోదయ విభిన్న ప్రతిభావంతుల పాఠశాలలో వైద్య శిబిరం





పెదవేగి, మేజర్ న్యూస్ : రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్,జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తం కుమార్ ఆధ్వర్యంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం వంగూరు గ్రామంలోని జె అండ్ జె కరుణోదయ విభిన్న ప్రతిభా వంతుల పాఠశాల నందు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యదర్శి కె.రత్న ప్రసాద్ మాట్లాడుతూ ఏలూరు పరిధిలోని వివిధ విభిన్న ప్రతిభావంతుల స్కూలు, హాస్టల్స్ నందు వైద్య శిబిరాలను నిర్వహించాలని,ఆయా సంస్థల్లో వారికి అందుతున్న వసతుల పైన తనిఖీలు నిర్వహించాలని ఆదేశాల ఇవ్వటం జరిగిందని అన్నారు. పాఠశాల నందు ఎముకల ,సాధారణ వైద్య శిబిరాన్ని నిర్వహించామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ కలతోటి డోమినిక్, కృష్ణ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ బి.కృష్ణ, ప్రభుత్వ వైద్యురాలు డాక్టర్ మాధవి,సోషల్ వర్కర్స్ మానేపల్లి రామారావు,మేతర అజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఉల్లాస్ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలి : ఎంపీడీవో




పెదవేగి,మేజర్ న్యూస్ : గ్రామీణ ప్రాంతాలలో ఇంకా అక్షరాస్యత తక్కువగా ఉన్న నేపథ్యంలో వారికి ప్రభుత్వం వారు ఉల్లాస్ అనే కార్యక్రమం ద్వారా వాలంటీర్లను నియమించి విద్యను నేర్పించడం జరుగుతు ఒదని పెదవేగి ఎంపీడీవో పి.శ్రీనివాస్ తెలిపారు.

శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో స్వయం సహాయక సంఘాలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో విద్య లేని మహిళలకు 27 మంది వాలంటీర్లను ఏర్పాటు చేసి వారికి ప్రభుత్వం ద్వారా విద్య నేర్పడం జరుగుతుందని దీనిలో భాగంగా మండల పరిషత్ కార్యాలయంలో ఒకరోజు శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని, గ్రామాలలోని మహిళలు ఈ ఉల్లాస్ కార్యక్రమం ద్వారా విద్యను నేర్చుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ అరుణ్ కుమార్, ఏపీఎం యేసు రత్నం తదితరులు పాల్గొన్నారు.

# కొల్లేరు ఫీల్డ్ ట్రిప్‌కు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు




**కైకలూరు,మేజర్‌న్యూస్:** కొల్లేరు పక్షుల అభయారణ్యానికి వై.వి.ఎన్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జువాలజీ విభాగం ఆధ్వర్యంలో పక్షుల అభయారణ్యానికి ఫీల్డ్‌ట్రిప్ నిర్వహించారు. జువాలజీ విభాగాధిపతి వి.సంధ్య,ఫ్యాకల్టీ సభ్యులు ఎం విజయకుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు పక్షుల రక్షణ పర్యావరణ పరిరక్షణ,కోర్స్ విభాగం క్షేత్రస్థాయిలో విజ్ఞానాన్ని అర్థం చేసుకునే విధానాలను వివరించారు.

విద్యార్థులు పుస్తకాలు మించి సహజ వాతావరణంలో పర్యావరణాన్ని పరిశీలించడం చాలా ముఖ్యమైన విషయం ఇటువంటి ఫీల్డ్ వారికి విజ్ఞానానికి మించిన అనుభవాన్ని ఇస్తాయి అని కొల్లేరు లాంటి అభయారణ్యాన్ని జీవన వైవిధ్యం గురించి ప్రత్యేకంగా తెలుసుకోవడం ద్వారా పర్యావరణంపై అవగాహన పెరుగుతుందన్నారు.విజయ్‌కుమార్ మాట్లాడుతూ వలస పక్షుల ప్రాముఖ్యతపై వివరిస్తూ పక్షుల ఆవాసాలు వాటి రక్షణ పై కీలక విషయాలను వివరించారు. వాతావరణ మార్పులు ఆహారం ఆవాస సమస్యల కానీ మానవ కారణాలతో కలిగే కాలుష్యం ఆవాస నష్టం వలన పక్షులకు ప్రమాదకరం ఇది జీవవైవిద్యానికి కూడా హానికరమన్నారు. డి ఉదయ ప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థులకు పుస్తక విజ్ఞానానికి మించి జీవవైవిద్యాన్ని అర్థం చేసుకునే అవకాశం ఇస్తాయని పేర్కొన్నారు.

## అభివృద్ధి పనులు పరిశీలించిన ఎమ్మెల్యే చింతమనేని



**పెదపాడు,మేజర్ న్యూస్:** మండలంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ శుక్రవారం ఉదయం పర్యవేక్షించారు. వసంతవాడ,తోట గూడెం,రామచంద్ర పురం, అందేఖాన్ చెరువు సహా కొత్తూరు గ్రామాల్లో ఉదయం స్థానిక కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే పర్యటించారు. కార్తీక మాసం పురస్కరించుకొని స్థానిక ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామాల్లో జరుగుతున్న రోడ్ల విస్తరణ సహా పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించారు. పల్లె పండుగ సహా ఇతర కార్యక్రమాలు ద్వారా గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో ఎక్కడ ఎలాంటి నాణ్యత లోపం లేకుండా పనులు జరిగేలా చూడాలని స్థానిక కూటమి నాయకులకు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సూచించారు.

## గంజాయి పట్టివేత : ఐదుగురు అరెస్ట్

దెందులూరు మండలంలోని సోమవరప్పా డు గ్రామం ద్వారక ఫ్లాట్స్‌లో శుక్రవారం రాత్రి 25 కేజీలు గంజాయి స్వాధీనం చేసుకొని ఐదు గురినిఅరెస్ట్ చేసామని పెదవేగి సీఐ వెంకట ేశ్వరరావు దెందులూరు ఎస్సై శివాజీ తెలిపారు. ఈ సంఘటనకు సంబంధించి వివరాలు ఈలా ఉన్నాయి నర్సీపట్నం నుంచి పాసింజర్ల మాదిరిగా25 కేజీల గంజాయిని ఏలూరు తంగెళ్ళమూడి సోమవరప్పాడు గ్రామాలకు చెందిన ఐదుగురు వ్యక్తులు తీసుకువచ్చి అమ్ముకోవడానికి విభజించుకుంటు న్నారన్నారు .తమ కందిన సమాచారం మేరకు సోమవరప్పాడు ఫ్లాట్స్‌లో దాడి చేసి నిందితులను అరెస్ట్ చేశామన్నారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## 11న జిల్లా పరిషత్ ప్రత్యేక సమావేశం

**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ప్రజా పరిషత్ ప్రత్యేక సమావేశం ఈ నెల 11వ తేదీ ఉదయం 9 గంటలకు ఏలూరులోని జిల్లా ప్రజాపరిషత్ సమావేశపు హాలులో నిర్వహించుట జరుగుతుందని జిల్లా పరిషత్ సీఈఓ కె.సుబ్బారావు ఒక ప్రకటనలో తెలిపారు.

## సిఎం సహాయ నిధి చెక్కులు అందించిన ఎమ్మెల్యే నాయకర్



నరసాపురం,మేజర్‌న్యూస్ : మొగల్తూరు మండలం కె. పి.పాలెం గ్రామంలో ముంగండ జెజిబాబు అనే వ్యక్తికి అనారోగ్యం కారణంతో ఆపరేషన్ జరుగగా వైద్య ఖర్చుల నిమిత్తం శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్ సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ. 6,01,543 (ఆరు లక్షల ఒక అయిదు వందల నలభై మూడు రూపాయలు) చెక్కును ఆకుటుంబానికి అందజేశారు. మొగల్తూరు మండలం పిప్పళ్ల వారి తోటకు చెందిన పిప్పళ్ల నాగలక్ష్మీ కి అనారోగ్య కారణంగా ఆపరేషన్ జరుగగా వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వారికి రూ.40వేల చెక్కు ఆ కుటుంబానికి అందజేశారు. శుక్రవారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది.తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు, ఆకన చంద్రశేఖర్,వాతాడి ఉమా, నిప్పులేటి తారకరామారావుజక్కం శ్రీమన్నారాయణ, అందే దొరబాబు, గుబ్బల మారాజు, బందేల ఎలీషా, మెహర్ బాబా, ఆజాద్, పిప్పల సత్య, పోలిశెట్టి సాంబ,ఇంటిమరలి నియోజక వర్గ జనసేన, టిడిపి, బిజెపి, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ భద్రత కోసం వివోఏలు నిరసన

**– డిప్యూటీ తాసిల్దార్ సందీప్ గౌడ్, ఏపీఎం ఝాన్సీకి వినతి**



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్:** వెలుగు శాఖలో పనిచేస్తున్న వివోఏలకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ వేధింపులు తొలగించాలని మూడవరోజు నిరసన కార్యక్రమం చేపట్టారు. జీలుగుమిల్లి మండలంలోని సిఐటియు అనుబంధ సంఘంతో కలిసి వెలుగు వివోఏలు స్థానిక ప్రజా సంఘాల కార్యాలయం నుండి మూడో రోజు ప్రదర్శనగా స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్దకు వెళ్లి నిరసన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి చిట్టి బొమ్మ కొండలరావు మాట్లాడుతూ వివోఏ లా పైన జరుగుతున్న వేధింపులు ఉద్యోగ భద్రతపైన, గత ఐదు నెలల నుండి పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలను తక్షణమే కూటమి ప్రభుత్వం పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసి స్థానిక డిప్యూటీ తాసిల్దార్ సందీప్ గౌడ్ కు వినతి పత్రాన్ని అందించారు. ఇందిరా కాంతి పథకం ఏపీఎం కార్యాలయానికి వెళ్లి ఏపీఎం ఝాన్సీకి వినతిపత్రాన్ని అందించారు.

తక్షణమే తమ సమస్యలను పరిష్కరించకపోతే దశల వారిగా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివోఏ గౌరవ అధ్యక్షులు ఉదా రమణ, వివోఏ సెక్రటరీ వై .వరలక్ష్మి, రాజేశ్వరి, మంగా, లక్ష్మి, కుమారి, వీరంకి సత్యవతి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేన్సర్ రోగి భూమిని స్వాహా చేసిన వ్యక్తిని శిక్షించాలి

**– క్రిస్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ జాషువా దానియేల్**



**ముదినేపల్లి,మేజర్‌న్యూస్ :** పాస్టర్ ముసుగులో ఓ వ్యక్తి కేన్సర్‌తో బాధపడుతున్న మహిళకు మాయమాటలు చెప్పి ఆమె భూమిని తన పేర వ్రాయించుకుని మోసగించాడని,ఆయనపై కేసు నమోదు చేసి బాధితురాలికి న్యాయం చేయాలని ఏలూరు జిల్లా క్రిస్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ జాషువా దానియేల్ ఆధ్వర్యంలో ముదినేపల్లి పోలీస్ స్టేషన్ వద్ద బాధితురాలితో ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముదినేపల్లి మండలం ప్రొద్దువాక గ్రామానికి చెందిన పెద్దింటి రామ తులసి కేన్సర్ వ్యాధితో బాధపడుతుండగా కలిదిండి మండలం పోతుమర్రుకు చెందిన పుట్టి రాంబాబు అను వ్యక్తి ప్రాణ భయంతో ఉన్న ఈమెను మోసగించి పొలాన్ని తన పేరున వ్రాయించుకున్నాడని తెలిపారు. తన భూమిని తనకు ఇమ్మన్నా ఇవ్వడం లేదని ఈ మేరకు పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని జెఎసి ఆరోపించింది.

బాధితురాలికి న్యాయం చేయాలని జెఎసి సిఐ రవికుమార్ కు విన్నవించి బాధితురాలి నుండి పిర్యాదును తీసుకున్నారు. బాధితురాలికి న్యాయం చేయాలని జెఎసి కోరింది. పిర్యాదును విచారణ చేస్తామని సిఐ జెఎసి వారికి తెలిపారు.

## అగ్ని ప్రమాద కుటుంబానికి ఆదివాసి మెడికల్ ఎంప్లాయిస్ చేయూత



జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్: చంద్రమ్మ కాలనీ గ్రామంలో గురువారం రాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో ఇంటితోపాటు సర్వం కోల్పోయిన కుటుంబాన్ని ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. సువర్ణ ఆధ్వర్యంలో ఏలూరు జిల్లా ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.శ్రీరాములు దొర కుటుంబ సభ్యులకు బట్టలు, దుప్పట్లు, వంట సామాగ్రి అందించారు. జీలుగుమిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ అసిస్టెంట్ కే. ప్రసాద్ ఐదు లీటర్ల వంటనూనె సింగిల్ కాట్ ఫోల్డింగ్ మంచం అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి సహాయం చేసారు. వారి చేసిన సహాయానికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలపగా గ్రామస్తులు అభినందించారు. ఆపదలో ఉన్న వారికి తమ వంతు చిన్న సహాయమని వైద్య సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ నాగమణి, హెచ్ వీ నాగరత్నం, ఆదిలక్ష్మి మరియు ఏఎన్ఎం సుబ్బలక్ష్మి స్వరాజ్యలక్ష్మి ఆశ కార్యకర్త రాజ్యలక్ష్మి గ్రామస్తులు పాల్గొన్నారు.

# 12 నుండి అపార్ ఐడిల కోసం ప్రత్యేక ఆధార్ క్యాంపులు

భీమవరం,మేజర్‌న్యూస్: ఈ నెల 12 నుండి అపార్ ఐడి జనరేషన్‌కు ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. జిల్లా లోని అన్ని ప్రాధమిక, ఉన్నత పాఠశాలలు, జూనియర్ కాలేజీలలో చదువుతున్న విద్యార్థులకు అపార్ ఐ.డి జనరేషన్ చేయుటకు అవసరమైన ఆధార్ కార్డు డేటా సవరణలకు అన్ని మండలాలు, మున్సిపాలిటిలలోని గ్రామ, వార్డు సచివాలయములలో 90 ఆధార్ సెంటర్ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం యాక్టివ్ గా వున్నా 90 ఆధార్ సెంటర్లలో నవంబర్ 12 నుండి 28వ తేదీ వరకు 15 రోజుల పాటు జిల్లా అంతట ప్రత్యేక మొబైల్ ఆధార్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆచంట రూరల్ – 2 గ్రామాలు, ఆకువీడు – 4, అత్తిలి రూరల్ –3, భీమవరం రూరల్ – 6, భీమవరం అర్బన్ –4, యలమంచిలి–4,గణపవరం –4, ఇరగవరం రూరల్ –3, కాళ్ళ రూరల్ –4, మొగల్తూరు రూరల్ –4, నరసాపురం అర్బన్ –4,నరసాపురం రూరల్ –3, పాలకొల్లు రూరల్ – 4, పాలకొల్లు అర్బన్ –3, పాలకోడేరు –3, పెంటపాడు రూరల్ – 2,పెనుగొండ –3,పెనుమంట్ర–3,పోడూరు–4, తాడేపల్లిగూడెం రూరల్ –4, తాడేపల్లిగూడెం అర్బన్ –4, తణుకు రూరల్–2, తణుకు అర్బన్ – 6, ఉండి రూరల్ –3,వీరవాసరం–4గ్రామాలు మొత్తం 90గ్రామాల్లో ప్రత్యేక ఆధార్‌క్యాంపులను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఏవైన మార్పులు–చేర్పులను పూర్తి చేసుకోవలసినదిగా జిల్లా కలెక్టర్ తెలిపారు.



## ముగిసిన బ్యాడ్మింటన్ టోర్నమెంట్ పోటీలు



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** స్థానిక శ్రీ దాసరి నారాయణరావు ప్రభుత్వ మహిళా కళాశాల నందు గురువారం, శుక్రవారం రెండు రోజులు బ్యాడ్మింటన్ పోటీలు ఉత్కంఠ గా జరిగాయి, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం అంతర్ కళాశాల మహిళ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ పోటీలలో రాజమండ్రి ప్రభుత్వ కళాశాల జట్టు ప్రథమ స్థానంలో నిలబడగా, ఎస్ కె ఎస్ డి మహిళా కళాశాల తణుకు, డాక్టర్ సి ఆర్ రెడ్డి కళాశాల ఏలూరు వరుసగా ద్వితీయ తృతీయ స్థానాలలో నిలిచారని, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎల్ .రమేష్ తెలిపారు, విజేతలకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.శోభారాణి, ప్రభుత్వ సిపిడిసి కార్యదర్శి గాదె జనార్ధన గుప్తా, వ్యాయామ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నతానియేలు, తట్టవర్తి సుధాకర్, చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు,యూనివర్సిటీ బ్యాడ్మింటన్ టీంకు అంజనీ దేవి,, సాయి రత్న, రేణు శ్రీ, నాగ దుర్గ భవాని, యమున, పద్మావతి లను స్టాండ్ బై ప్లేయర్స్‌గా నాగలక్ష్మి, శ్రేయలను యూనివర్సిటీ అబ్జర్వర్ నతానియేలు సెలక్షన్ కమిటీ మెంబర్లు రత్నకుమారి, సుమతి లను ఎంపిక చేసినట్లు తెలిపారు, వీరు నవంబర్ 26న కర్ణాటక రాష్ట్రంలో దవనగెరెలో జరిగే సౌత్ జోన్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్లో నన్నయ యూనివర్సిటీ తరపున పాల్గొంటారని ప్రిన్సిపల్ డాక్టర్ పి.శోభారాణి తెలిపారు.

## డీఎస్సీ శిక్షణ కొరకు స్క్రీనింగ్ టెస్ట్ వాయిదా

**ఏలూరు,మేజర్‌న్యూస్:** జిల్లాలో ప్రతిభావంతులైన పేద ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో జరగ బోవు ఉచిత డీఎస్సీ శిక్షణ కొరకు ఈ నెల 10 తేదిన జరిగే స్క్రీనింగ్ టెస్ట్‌ను ఎమ్మెల్సీ ఎలక్షన్స్ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్' అమలులో ఉన్నందున ప్రస్తుతానికి వాయిదా వేయడం జరిగినది. తదుపరి డీఎస్సీ స్క్రీనింగ్ టెస్ట్ జరుగు తేదిని తరువాత తెలియజేస్తామని జిల్లా సాంఘిక సంక్షేమశాఖ అధికారి వి.జయ ప్రకాష్ తెలిపారు. కావున జిల్లాలో గల ప్రతిభావంతులైన ఎస్సీ,ఎస్టీ విద్యార్థులు అందరూ పైన తెలిపిన విషయంను గమనించగలరని కోరారు.

## యానిమేటర్లుకు ఉద్యోగ భద్రత కల్పించాలి సీఐటీయూ




**కుక్కునూరు,మేజర్ న్యూస్ :** యానిమేటర్లు బకాయి వేతనాలు విడుదల చేయాలని సిఐటియు మండల కార్యదర్శి యర్రం సాయికిరణ్ ప్రభుత్వాని డిమాండ్ చేశారు. యానిమేటర్లు సమస్యలపై ధర్నాలు మూడోవ రోజు శుక్రవారం నాడు తహశీల్దార్ కార్యాలయం వద్దకు ర్యాలీగా వెళ్లి ధర్నా చేసి, సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సిఐటియు ఆధ్వర్యంలో యానిమేటర్లు అందజేశారు. ఈ సందర్భంగా సాయికిరణ్ మాట్లాడుతూ,గ్రామీణ పేదరికం నిర్మూలన కోసం అహర్నిశలు కృషి చేస్తున్న యానిమేటర్లు చాలి చాలని జీతాలతో కుటుంబ పోషణ గడవ తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అని వారికి రావాల్సిన 6 నెలలు బకాయిల వేతనాలు ప్రభుత్వం విడుదల చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది అని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిన కాలపరిమితి సర్క్యులర్ రద్దు చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం హామీని అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యానిమేటర్లు యూనియన్ అధ్యక్షులు కుర్ర గ్రేసి, కార్యదర్శి మెడవరపు రమాదేవి యానిమేటర్లు కృపజ్యోతి, కృష్ణవేణి, అమ్మోజి, లక్ష్మీపార్వతి, అనురాధ, అలివేలు, లక్ష్మీ, కీర్తన, జ్యోతి,తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పోష్ చట్టంపై అవగాహన




**ఏలూరు,మేజర్‌న్యూస్:** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తం కుమార్ ఆధ్వర్యంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ శుక్రవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భవనము నందు మహిళా ఉద్యోగులకు పోష్ యాక్ట్ 2013, సంస్థలలో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులపై లైంగిక వేధింపుల నిరోధం అనేఅంశంపైన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళల పైన లైంగిక వేధింపులు ఎక్కువగా జరుగుతున్నవని వీటి అరికట్టడానికి అనేక చట్టాలు రూపొందించారని, ఈచట్టాలలో భాగంగా పోష్ యాక్ట్‌ను తీసుకురావడం జరిగిందని తెలియజేశారు. ఈ చట్ట ప్రకారము ప్రతి సంస్థలోని మహిళా ఉద్యోగులు రక్షణ కొరకు కమిటీలు ఏర్పాటు చేయాలని, ఎవరికైనా వేధింపులకు గురైన సదరు కమిటీ ముందు ఫిర్యాదు చేసుకోవచ్చని తెలియజేశారు. ఆ కమిటీ సభ్యుల వివరాలను సంబంధిత కార్యాలయము నందు ఉంచాలని సూచించారు. ఎవరైనా ఇటువంటి సమస్యలు ఎదురైనప్పుడు జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించిన ఉచిత న్యాయ సహాయ అందించబడుతుందని కావున ఈ అవకాశాన్ని అవసరమైన పక్షంలో ఉపయోగించుకోవచ్చు తెలిపారు.

కార్యక్రమంలో ట్రైనీ జడ్జీలు వి.రఘునాథ్, టి.ఏ.ఎస్. ఎస్.ఆర్.ఆదిత్య రిషిక్, ఏ.వినాగరాజు, కె.స్పందన, జె.బి.టి.ఎస్. దేవి, కుమారి డి.అరుంధతి ప్యానల్ లాయర్లు పాల్గొన్నారు.

## విద్యుత్ ఛార్జీల పెంపును వ్యతిరేకిసూ ధర్నా



**ఏలూరు,మేజర్‌న్యూస్:** పీసీసీ అధ్యక్షుల ఆదేశాల మేరకు విద్యుత్ ఛార్జీల పెంపును వ్యతిరేకిస్తూ ఏలూరులోని విద్యుత్ సర్కిల్ ఆఫీస్ వద్ద నిర్వహించిన ధర్నాలో కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు. డీసీసీ అధ్యక్షులు రాజనాల రామ్‌మోహన్ రావు, జిల్లా ఇన్‌చార్జ్ సంజీవ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉన్నమట్ల ఎలిజా,గౌతు సత్యేంద్ర బాబు,పీసీసీ అధికార ప్రతినిధి మద్దాల ప్రసాద్, నియోజకవర్గ కోఆర్డినేటర్లు పాల్గొని విద్యుత్ ఛార్జీల పెంపుపై తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.ఈసందర్భంగా డీసీసీ అధ్యక్షులు రాజనాల రామ్ మోహన్ రావు మాట్లాడుతూ,'విద్యుత్ ఛార్జీల పెంపు ప్రజలకు తీవ్రమైన ఆర్థిక భారంగా మారింది. ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము."జిల్లా ఇన్‌చార్జ్ సంజీవ రెడ్డి అభిప్రాయపడ్డారు, "రాష్ట్రంలో ఇప్పటికే ప్రజలు రోజువారీ ఖర్చులతో ఇబ్బంది పడుతున్నారు. విద్యుత్ ఛార్జీల పెంపుతో వారి జీవితాలు మరింత కష్టతరమవుతున్నాయి. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉన్నమట్ల ఎలిజా పేర్కొన్నారు,'ప్రజలకు ఆర్థిక భారం మోపడం సరికాదు. విద్యుత్ సంస్థలు ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని డిమాండ్ చేశారు. పోలవరం కోఆర్డినేటర్ బండి భాస్కర్ రావు, జిల్లా లీగల్ సెల్ చైర్మన్ వాసు బొడ్డు,తాళ్ల చక్రవర్తి,పెద్దిరెడ్డి పద్మ,చంద్రశేఖర్, కొమ్మిన సాంబశివరావు,సుబ్బారావు,కే వెంకటేశ్వరరావు, వైరాటాలు,ఈకార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్లు, పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం కలిగివున్న ఇద్దరు అరెస్ట్



**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్ :** ఎక్సైజ్‌శాఖ అధికారులు దాడుల నిర్వహించి తెలంగాణ రాష్ట్రం మద్యం ఆంధ్ర రాష్ట్ర మద్యం అక్రమంగా నిల్వ చేసిన ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీను బాబు తెలిపారు.

తెలిపిన వివరాల ప్రకారంమండలంలోని అంకన్న గూడెంలో ఎక్సైజ్ అధికారుల దాడులలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన 40 మద్యం బాటిళ్లు, ఆంధ్రకు చెందిన 12 మద్యం బాటిళ్లు పట్టుకుని సీజ్ చేసామని ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు సిఐ శ్రీనుబాబు తెలిపారు. వీరితోపాటు ఎక్సైజ్ ఎస్సై ఎస్ఎంఎస్ సుబ్రమణ్యం సిబ్బంది పాల్గొన్నారు.

## టైమ్ ఛేంజ్ అలెర్ట్! జీ తెలుగు సింగింగ్ షో సరిగమప సీజన్ 16 నవంబర్ 10 నుండి ప్రతి ఆదివారం రాత్రి 8:30 గంటలకు, తప్పక చూడండి!

ఏలూరు,మేజర్ న్యూస్: విజయవంతంగా కొనసాగుతున్న జీ తెలుగు సింగింగ్ షో సరిగమప సీజన్ 16 – ది నెక్స్ట్ సింగింగ్ యూత్ ఐకాన్ ప్రత్యేక ఎపిసోడ్స్తో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది.

ప్రారంభం నుంచీ తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న మ్యూజికల్ రియాలిటీ షో సరిగమప సీజన్ 16 నవంబర్ 10 నుండి ప్రతి ఆదివారం రాత్రి 8:30 గంటల నుంచి 10 గంటల వరకు ప్రసారం కానుంది. ఎనర్జిటిక్ యాంకర్ శ్రీముఖి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న ఈ సీజన్కి సంగీత దిగ్గజాలు కోటి, ఎస్పీ శైలజ, కాసర్ల శ్యామ్తో ఈ సీజన్ ఉత్తేజకరమైన ప్రదర్శనలు, మనసును హత్తుకునే పాటలతో సంగీత ప్రియులకు మరింత వినోదం పంచబోతోంది.




ప్రతి కంటెస్టెంట్ తమ ఆకట్టుకునే ప్రదర్శనలతో తెలుగు ప్రేక్షకులకు ఫేవరెట్గా మారుతున్నారు. ఔత్సాహిక గాయకులు తదుపరి సింగింగ్ సెన్సేషన్ టైటిల్ కోసం పోటీ పడుతుండటంతో థ్రిల్లింగ్ కాంపిటీషన్లు, మరచిపోలేని క్షణాలను అందిస్తూ ప్రతి వీకెండ్ను మరింత స్పెషల్ చేస్తోంది. ఆదివారం అంతులేని వినోదం అందించే ఉద్దేశంతో జీ తెలుగు సరిగమప సీజన్ 16 ప్రసార సమయాన్ని మరింత పెంచింది. శ్రోతల మనసును తాకే సంగీతంతోపాటు చక్కని వినోదం అందించే లక్ష్యంతో వస్తున్న జీ తెలుగు సరిగమప సీజన్ 16 ప్రతి ఆదివారం రాత్రి 8:30 గంటలకు, తప్పక చూడండి! సంగీత ప్రియులకు జీ తెలుగు కానుక. సరిగమప సీజన్ 16 ఈ ఆదివారం నుండి ప్రతి ఆదివారం రాత్రి 8:30 గంటలకు, మిస్ కాకండి!

## గుర్తుతెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి



ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్: మండలంలోని బుట్టాయిగూడెం హైవేపై రాజమండ్రి నుండి విజయవాడ వైపు వెళుతున్న గుర్తు తెలియని వాహనం బైక్ పై వెళుతున్న యువకుడును బలంగా ఢీకొట్టడంతో యువకుడు అక్కడే మృతి చెందాడు.సమాచారం అందుకున్న భీమడోలు సర్కిల్ ఇన్స్పెక్టర్ విల్సన్ ద్వారకాతిరుమల ఎస్సై సుధీర్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.


## 2030 నాటికి 100 శాతం అక్షరాస్యత సాధించాలి : ఎంపీడీఓ భార్గవి




**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** 2030 నాటికి 100శాతం అక్షరాస్యత సాధించాలని,దీనిలో భాగంగా మహిళలకు ఆర్థిక అక్షరాస్యత డిజిటల్ అక్షరాస్యత,క్రీయాత్మక కార్యక్రమాన్ని మహిళలకు నేర్పుతామని మండల పరిషత్ అధికారిణి బి.భార్గవి తెలిపారు. మండల కేంద్రమైన అగిరిపల్లి వెలుగు కార్యాలయంలో శుక్రవారం ఉల్లాస్ అక్షరాస్యత (వయోజన విద్య) ప్రోగ్రాం పై మండల స్థాయి, ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని వెలుగు ఏపీఎం దయాల రాజశేఖర్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీడీఓ భార్గవి మాట్లాడుతూ వాలంటరీ టీచర్స్,లెర్నర్స్‌కు సంబంధించి నటువంటి ట్రైనింగ్ మెటీరియల్ బుక్స్,అక్షర వెలుగు మార్గదర్శిని, అక్షర వెలుగు సంక్షిప్త వాచకం ఆవిష్కరించి,అతిధులకు అందజేశారు. ఏపీఎం దయాల రాజశేఖర్ మాట్లాడుతూ ఆగిరిపల్లి మండలంలో 19 పంచాయతీ లలో,27 సెంటర్స్ ద్వారా, ఒక్కొక్క సెంటర్లో ఒక్కొక్క టీచర్‌కి ఒక పదిమంది లేర్నర్స్ ( నిరక్షరాస్యులు )చొప్పున మొత్తం 270 మంది లెర్నర్స్ ని డిఆర్డిఏ వెలుగు మండల సమైక్య ద్వారా గుర్తించడం జరిగిందని,వారికి 27 మంది ట్రైనర్స్ (వివోఏ)ల ద్వారా 2024 మార్చి వరకు చదువు చెప్పించే కార్యక్రమాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయడం అభినందించదగిన విషయమని అన్నారు.

ఎంఈఓ 1 సర్వేశ్వరరావు మాట్లాడుతూ నిరక్షరాస్యులు అందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఎంఈఓ 2 ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకు వెళ్ళవలసిన పూర్తి బాధ్యత వాలంటరీ టీచర్స్ దే అని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మండలంలో ఉన్నటువంటి 27 మంది వాలంటరీ టీచర్స్(వివోఏ)లు ,సీసీలు దివ్య, లక్ష్మి,రజిత కంప్యూటర్ ఆపరేటర్ రాంబాబుతదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే ఆలపాటి రాజాని పరామర్శించిన ఇంచార్జీ మంత్రి 'నాదెండ్ల '



పెదవేగి,మేజర్‌న్యూస్: పెదవేగి మండలం లక్ష్మి పురం స్వగ్రామంలో తెనాలి మాజీ ఎమ్మెల్యే ఆలపాటి రాజా మాతృ మూర్తి ఆలపాటి వనజాక్షి(91) ఇటీవల కాలంలోతుది శ్వాస విడిచారు. లక్ష్మీపురం గ్రామంలో ఏలూరు ఇన్చార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ శుక్రవారం ఆలపాటి వనజాక్షి చిత్రపటానికి నివాళులు అర్పించి ఆలపాటి రాజాను పరామర్శించారు. వారితోపాటు మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్,పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముదినేపల్లి మండలాన్ని కృష్ణాజిల్లాలో విలీనం చేయాలి

**– సిఎంకు అమరావతి రాజధాని బ్రాండ్ అంబాసిడర్ వైష్ణవి వినతి**




**ముదినేపల్లి,మేజర్ న్యూస్ :** ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గంలో ఉన్న ముదినేపల్లి మండలాన్ని కృష్ణాజిల్లాలో విలీనం చేయాలని డాక్టర్ మనోజ్ కుమార్ కుమార్తె అమరావతి రాజధాని బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి మండలంలోని ప్రజాభిప్రాయాన్ని సీఎం చంద్రబాబు నాయుడుకు వినతిపత్రాన్ని అందజేయనున్నట్లు పేర్కొన్నారు. గతంలో కృష్ణాజిల్లాలో ఉన్న ముదినేపల్లి మండలాన్ని ఏలూరుజిల్లాలో కలపడం వల్ల ఇక్కడ ప్రజలు ,ఉద్యోగులు , విద్యార్థులు , రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా జిల్లాలో శివారు ప్రాంతంలో ఉన్న ముదినేపల్లి మండలం పొలరాజ్ ,క్యాంబెల్, బిఎండి ప్రధాన కాలువల ద్వారా ముదినేపల్లికి సాగు, త్రాగునీరు అందించేవారు. ఇప్పుడు ఏలూరులో కలపడంతో సాగు, త్రాగునీటికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ముదినేపల్లి నుండి ఏలూరుకు బస్సు సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రతిరోజు వివిధ పనుల నిమిత్తం ఏలూరు వెళ్లడం మండల ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని దీనిపై సమగ్ర విచారణ జరిపి గతంలో మాదిరిగా ముదినేపల్లి మండలాన్ని కృష్ణాజిల్లాలో యథాస్థితిలో కొనసాగించాలని పేర్కొన్నారు.


# నిర్ణీత రవాణా చార్జీలతో ఉచిత ఇసుక

**– వాహనం అవసరమైన వారు ఫెసిలిటేషన్ సెంటర్‌కు ఫోన్ చేయాలి**



**భీమవరం,మేజర్ న్యూస్:** ఇసుక వినియోగదారుడు నేరుగా ఫెసిలిటేషన్ సెంటర్ కు ఫోన్ చేసి నిర్ణీత ధరలకే ఇసుక రవాణా వాహనాలను పొందవచ్చునని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి విజ్ఞప్తి చేశారు. జిల్లాలో ఇసుక కొరత కారణంగా ఇబ్బందులను ఎదుర్కొంటున్న వినియోగదారులకు మరింత సులువుగా ఇసుకను పొందేందుకు రీచ్‌లను అందుబాటులో ఉంచడంతోపాటు, నిర్ణీత ధరలకే రవాణా వాహనాలను ఏర్పాటు చేయడానికి కూడా జిల్లా యంత్రాంగం చేసిన ప్రయత్నాలు ఫలించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. జిల్లాలోని ట్రాన్స్పోర్ట్ లతో పలు దఫాలుగా చర్చించిన మీదట ఇసుక రవాణాకు నిర్ణీత ధరలకు వెహికల్స్‌ను అందుబాటులో ఉంచేందుకు ముందుకు వచ్చారని తెలిపారు. జిల్లాలోని ఇసుక వినియోగదారులు అధిక రవాణా చార్జీలు చెల్లించి ఇబ్బంది పడవలసిన అవసరం లేదని, జిల్లా కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన ఇసుక ఫెసిలిటేషన్ సెంటర్ నెంబర్లకు 93914 45753, 86682 91997, 81869 39223, 95501 75144 ఫోన్ చేసి వాహనాన్ని ఇసుక రవాణాకు పొందవచ్చునని తెలిపారు. సంబంధిత వాహనంలో వినియోగదారుడు నేరుగా రీచ్ కు చేరుకుని ఆధార్ కార్డు ద్వారా ఉచిత ఇసుకను లోడింగ్ చార్జీలతో పొందవచ్చునని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరుచున్నారు.

# గ్యాస్ డీలర్లు, ఆయిల్ కంపెనీ యాజమాన్యాలతో సమీక్ష





## – దీపం–2పై సమావేశం నిర్వహించిన జెసి ధాత్రిరెడ్డి

**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఉచిత గ్యాస్‌సిలిండర్ల సరఫరా(దీపం–2) పథకంపై జిల్లాలోని గ్యాస్ డీలర్లు, ఆయిల్ కంపెనీ యాజమాన్యాలు, పౌర సరఫరా అధికారులతో శుక్రవారం స్థానిక గోదావరి సమావేశ మందిరంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లాలోని గ్యాస్ డీలర్లు, ఆయిల్ కంపెనీ యాజమాన్యంతో మాట్లాడుతూ జిల్లాలోని గల మొత్తం 6,31,044 మంది బియ్యం కార్డుదారులలో గాను ఉచిత గ్యాస్ సిలిండర్ పొందుటకు అర్హులుగా ఎంపిక చేయుట జరిగిందన్నారు.

ప్రతీ బియ్యం కార్డుదారులకు ఆధార్,గ్యాస్ వినియోగదారుని నెంబర్,బ్యాంక్ ఎకౌంటు వివరాలతో లింక్ చేసుకొనవలసివుందన్నారు. ఈ పథకం లో లబ్ధిదారులు ఎప్పటిలాగే వారి మొబైల్ నెంబర్‌తో గ్యాస్ సిలిండర్ కోసం బుకింగ్ చేసుకోవాలన్నారు. సిలిండర్ డెలివరీ సమయం లో ఎప్పటిలాగే నిర్నిత ధర చెల్లించాలన్నారు. అలా చెల్లించి సిలిండర్ పొందిన 48 గంటలలోగా వారు చెల్లించిన ధర మొత్తం తిరిగి వారి బ్యాంకు ఖాతాకు జమ చేయబడుతుందన్నారు. ఈ పథకం పొందుటలో ఏవైనా ఇబ్బందులు తలెత్తినచో 1967 అనే టోల్ ఫ్రీ నెంబర్‌కి కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఈ పథకం ద్వారా మొదటి ఉచిత సిలిండర్‌ను పొందుటకు నవంబర్ 1వ తేదీ నుండి 31 మార్చి 2025 మధ్య కాలంలో పొందవచ్చన్నారు.మొదటి ఉచిత సిలిండర్ బుకింగ్ కోసం 5నెలల సమయం ఉన్నందున లబ్ధిదారులు ఎటువంటి ఆందోళన చెందవలసిన పనిలేదని తెలిపారు. ఏలూరు జిల్లాలో 55 గ్యాస్ ఏజెన్సీ ఉండగా దీపం – 2 పథకంలో ఇప్పటి వరకూ మొదటి ఉచిత సిలిండర్ కోసం 1,05,214 లబ్ధిదారులు బుకింగ్ చేసుకున్నారన్నారు.

వారిలో ఇప్పటి వరకూ 78,752 ఉచిత సిలిండర్లు పొందారన్నారు. ఇప్పటి వరకూ ఈ పథకం ద్వారా లబ్ది పొందిన వారి నిమిత్తం రూ.4 కోట్ల 30 లక్షల సబ్సిడీ విడుదలైయిందన్నారు. ఈ ఉచిత గ్యాసు సిలిండర్ పథకం పొందుటలో ఏవైనా సందేహాలు, ఇబ్బందులు లేదా ఫిర్యాదులు ఉన్నచో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా కానీ, టోల్ ఫ్రీ నెంబర్లు అయిన 1967, 1800 425 6453కి గానీ కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు.

## కొల్లేరు ప్రజల సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే డా.కామినేని



**కైకలూరు,మేజర్ న్యూస్:** స్థానిక ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ కొల్లేరు గ్రామాలు పర్యటించారు. గుమ్మళ్ళపాడు గ్రామంలో జడ్పీ నిధులతో నిర్మించిన 2 సిసి రోడ్లను ప్రారంభించారు. అలాగే గ్రామంలో నూతన వాటర్ ప్లాంట్ బెడ్‌ని ప్రారంభించారు. అనంతరం పందిరిపల్లె గూడెం పి హెచ్ సి సందర్శించి అక్కడున్న పరిస్థితులను డాక్టర్స్‌తో మాట్లాడారు. అనంతరం కొల్లేరు గ్రామాల నాయకులతో సమావేశమై పలు సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ వడ్డీ సాధికారిక కన్వీనర్ బలే ఏసు రాజు, జడ్పీటిసి సభ్యురాలు కూరెళ్ళ బేబీ, తెలుగు దేశం పార్టీ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు,తెలుగు యువత రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పూల రామచంద్ర రావు (రాజి) ఎంపీపీ అడవి వెంకటకృష్ణ,జనసేన పార్టీ నాయకులు కొల్లి బాబి తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన సదస్సు



**కైకలూరు,మేజర్ న్యూస్:** మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ వారు జాతీయ సేవల దినోత్సవ సందర్భంగా శుక్రవారం మండల లీగల్ సర్వీసెస్ కమిటి ఛైర్మన్ వి.వి.ఎన్.వి.లక్ష్మి చట్టాలపై అవగాహన సదస్సును శ్యామలాంబపురం గ్రామ పంచాయతీ ఆఫీస్ నందు నిర్వహించారు. లక్ష్మి మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కైకలూరు ప్యానల్ న్యాయవాదులు పి.పవన్ కాంత్,మరొక న్యాయవాది రమాపార్వతి శ్యామలాంబపురం సర్పంచ్ పంచాయతీ ఆఫీస్ సిబ్బంది,తదితరలు పాల్గొన్నారు.

## అభయ మహిళా రక్షక ప్రోగ్రామ్ పై అవగాహనా కార్యక్రమం



**అగిరిపల్లి,మేజర్ న్యూస్:** నూజివీడు రూరల్ ఇన్స్పెక్టర్ కె రామ కృష్ణ,ఆగిరిపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ శుభ శేఖర్ మండల కేంద్రమైన ఆగిరిపల్లిలో జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణలో శుక్రవారం విద్యార్థిని,విద్యార్థులకు అభయ మహిళ భద్రత అనే అంశాలపై విద్యార్థిని, విద్యార్థులకు అవగాహనను కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ విద్యార్థిని విద్యార్థులతో మాట్లాడుతూ నేటి సమాజంలో నేర ప్రవృత్తి కలిగిన నేరగాళ్లను అదుపులోనికి తీసుకురావాలనే ముఖ్య ఉద్దేశంతోనే,ఈ అభయ మహిళా భద్రతను జిల్లా ఎస్పీ ప్రవేశపెట్టినట్లు, అభయ బీట్లను జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసినాని తెలిపారు.ఎవరైనా ఆపద సమయంలో వెను వెంటనే పోలీసు వారి సహాయము కొరకు డయల్ 112కు ఫోను ద్వారా సమాచారం అందించిన పది నిమిషాలలో పోలీసులు మీకు భద్రతను ఏర్పాటు చేస్తారని, అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.